# వాళ్ళకీ వున్నాయి కష్టాలు

**వీభాష్యం రాజేశ్వర రావు**



నాకు చిన్నప్పటి నుండి ఓ కోరిక వుండేది - చేస్తే బేంకులోనే ఉద్యోగం చెయ్యాలని! దానికి కారణాలు చాలా ఉన్నాయి! మా నాయనమ్మగారు నన్ను ఎత్తుకుని ముద్దు చేస్తూ "మా బాబే... మా బాబు.. గజలక్ష్మి బేంకు మేనేజరు అయిపోతాడు మావాడు.." అంటూ ఉండేది. అందువల్ల రాను రాను ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా పోస్టు కన్నా గజలక్ష్మి బేంకు మేనేజరు పోస్టు పెద్దదేమోగా అనే భ్రమలో చాలా రోజులు ఉండిపోయాను. అందువల్ల పెద్దయ్యాక బేంకు ఉద్యోగం చెయ్యకపోతే ఆ బతుకు బతికేం లాభం?' అంతకంటే ఏ నూతిలోనో పడి చావటం బెటరు! బేంకు బతుకే మధురం అనే నిశ్చయానికి వచ్చేను.

ఆరోతరగతి చదువుతుండగా మా మేష్టారు ఓ వ్యాసరచన పోటీ పెట్టారు. 'మీరు పెద్దయిన తరువాత ఏం చేస్తారు? ఎందుకని? కారణాలు వివరిస్తూ ఓ వ్యాసం రాయమన్నారు. నేను బ్యాంకు ఆఫీసరునయిపోతాను అంటూ పరపరా వ్యాసం రాసి పారేశాను. కారణాలు - హాయిగా కడుపులో చల్ల కదలకుండా నేను కింద కూర్చుని ఉద్యోగం చెయ్యొచ్చు. బేంకులో మంచి ఫర్నీచరు ఉంటుంది. బేంకు బిల్డింగులు ఎంతో బాగుంటాయి. ... బట్టలు మడత నలగవు.. కౌంటరులో కూర్చొనే సిగరెట్టు కాల్చుకో వచ్చు. అంటూ బోలెడు కారణాలు రాసి ఆఖరున రాసిన ఆఖరు కారణం చదివి మా తెలుగు మాష్టారు పడీపడీ నవ్వడం ప్రారంభించారు. అదేమిటంటే - 'బేంకులో బోలెడు డబ్బు ఉంటుంది కనుక మన అర్జంటు అవసరాలకు దాన్ని వాడుకొని మళ్ళీ మన జీతం రాగానే అందులో పెట్టెయ్యొచ్చు' అని రాసాను.

అలాటి పనులు చేస్తే జైలు కటకటాల ఊచలు లెక్కపెట్టాలి జాగ్రత్త అంటూ హెచ్చరించారు ఆయన. 'బేంకులో డబ్బు సాయంకాలానికల్లా లెక్ఖ కట్టి స్ట్రాంగ్ రూమ్‌లో ఉంచాలి కానీ బయటకు తెచ్చి వాడుకోకూడదు' అని ఆయన చెప్పిన విషయం నాకెందుకో అంత డెమాక్రాటిక్ థింకింగ్‌లా అన్పించలేదు. కొత్త నోట్ల కట్టలు లోపల వదిలి పెట్టి, బయట మన అవసరాలకు యిబ్బంది పడటం నాకేమంత నచ్చలేదు - ఆ రోజుల్లో! అంత మాత్రం చేత బేంకు ఉద్యోగం మీద మోజు కూడా తగ్గలేదు. అయితే ఆ తరువాత జీవితంలో అప్పుడప్పుడు ఎదురైన సంఘటనలు నా ఆలోచనా పంథాను మార్చివేసాయి.

నేను కాలేజీలో చదువుకునే రోజుల్లో మా మేడమీద ఓ కొత్తగా పెళ్ళయిన జంట అద్దెకు దిగారు. అతడు పొద్దుట యిల్లు వదిలితే మళ్ళీ రాత్రి ఏ తొమ్మిది గంటలకో కొంపకి చేరుకునేవాడు. అతని భార్య అతని కోసం దిగాలుగా ఎదురు చూస్తూ కళ్ళల్లో వత్తులు వేసుకుని గడిపేది. ఆ తరువాత తెలిసింది నాకు అతను బేంకులో కేషియర్‌గా పని చేస్తున్నాడని!

"ఏమిటండీ యింతాలస్యం? ఎప్పుడో అయిదుగంటలకు బేంకు అయిపోతే ఇప్పుడా యింటికి రావడం?" అంటూ విసుక్కునేది.

"కేషు టాలీ కాలేదు!" అనేవాడు.

రోజూ ఈ స్టాకు రిప్లయి విని ఆ అమ్మాయికి విసుగెత్తిపోయింది. "రోజూ కాషు టాలీ కాకపోవడం ఏమిటి?... నిజమేనా?" అంటూ నిలదీసింది ఓ రోజున.

"నిజమే... నా మాటనమ్ము!" అంటూ మొత్తుకున్నాడు.

అంతలోనే ఆ అమ్మాయి ఏడుపు ఆరంభించింది.

"అదేమిటి? ఎవరయినా పోయారా?... ఎందుకా ఏడుపు?" అంటూ అతడు బెంబేలు పడిపోయాడు.

"నిజం చెప్పండి. నా మీద మోజు తీరిపోయింది మీకు!" అంటూ గోల పెట్టింది.

"ఓసి వెర్రి మొహమా! సరిగ్గా నీ మొహం చూసిందేదీ... అప్పుడే మోజు తీరి పోవటానికి?.. .. అయినా అయిదేళ్ల బట్టి నిత్యం చూస్తున్న మా మేనేజరు మీదే మోజు తగ్గలేదు... అనవసరంగా బెంగ పెట్టుకోకు" అంటూ సముదాయించాడు.

ఆ తర్వాత రోజుల్లో మరో మిత్రుడు పరిచయమయ్యాడు మా స్వగ్రామంలో! అతడూ బేంకు ఉద్యోగే! పొద్దుటే లుంగీ కట్టుకుని ఆరింటికల్లా బయటకు వెళ్ళి పోయేవాడు యింట్లోంచి. మళ్ళీ బేంకు టైముకి ఆదరా బాదరాగా వచ్చి నాలుగు మెతుకులు తిని బేంకుకి

పరిగెత్తేవాడు. ఓ రోజు పొద్దుటే అన ాపల్లి వెళదామని నేను బస్సు స్టాండుకు వస్తే అక .డ కనబడ్డాడు. రిక్షాలు ఆపి ఉంటే వాళ్లతో మా ాడుతున్నాడు. పొద్దుటే లుంగీ కట్టుకు వచ్చి రిక్షా ాళ్ళ కుశలాలు అడిగే హాబీ నాకు చాలా వింతగా ోచింది.

సంగతేమిటో చూద్దామని ద రకు వెళ్ళేను.

టాపు తీసేసిన రిక్షాలో ళ్ళు రెండూ బారజాపుకుని తొక్కే సీటుపై క ళ్ళు పెట్టుకుని విలాసంగా చుట్టకాలుస్తూ పే పరు చదువుతున్నాడు రిక్షావాడు. మా మిత్రుడు ఎంతో ద్ధికగా చేతులు కట్టుకుని నిలబడి మాట్లాడుతున్నాడు.

వాళ్ళ సంభాషణ ఈ విధంగ వుంది.

"అది కాదు పెంటయ్యగారూ . పరిస్థితి అర్థం చేసుకోవాలి మీరు..."

"ఏటా పరిస్థితి?..." రిక్షావా పు నిర్లక్ష్యంగా అన్నాడు.

"మీరు కట్టాల్సి రెండు రూపా యలూ రోజూ కట్టేస్తే మరొకరికి సహాయపడవచ్చుగా మేం....."

"డబ్బుల్లేవు..."

"అలా అంటే ఎలా?"

"మరింకెలాగ అనమంటావం ్య... బేరాలు సరిగ్గాలేవు... రోజూ వీటితో మాకు భలే గొడవొచ్చిపడిందే.." అంటూ వి సుక్కున్నాడు రిక్షావాడు.

నేను ఆత్రుత ఆపుకోలేక దగ్గ కు వెళ్ళి మా మిత్రుణ్ణి సంగతేమిటని అడిగాను.

"ఏం చెప్పమంటారు మా అ ?... వాళ్ళకి రిక్షాలు కొనుక్కోవటానికి ఋ ణిచ్చేం మా బ్యాంకు ద్వారా... రోజూ రెండు రూపాయలు కట్టి అప్పు తీర్చాలి.. కానీ వీళ్ళు ట్టరు... మా మేనేజరేమో వాళ్ళని మోటివే ్ చెయ్యమంటాడు... ఎలా చెప్పండి?... వాళ్ళ మోటివేషన్ ఏమిటి? నా పిండాకూడు." అంటూ తెగబాధపడిపోయాడు.

నాకు అతని పరిస్థితి చూస్తే జ లి వేసింది.

అంతలో మరో రిక్షవాడు వచ్చి "ఈ యేల్టికి చాలుసార్... ఎక్కండి, యింటి పోదాం..." అంటూ బండి తీసుకువచ్చాడు. ా మిత్రుడు నీరసంగా ఎక్కి అందులో కూలబ ్డాడు.

"ఫ్రీగా రిక్షా త్రిప్పన్న మాట" అన్నాను నవ్వుతూ.

"ఫ్రీయా, నా పిండా కూడ ' వాళ్ళకి బేరాల్లేవుట!... అందుకని బేరా నేనేచూసి పెట్టాలి... నన్ను యింటి దగ్గర దింప ందుకు ఈ వేళ వాడిఖాతాలో రెండురూపాయలు ము కట్టాలి... ఇలా రోజూ ఒకడికి బేరం చూపిస్తున్నా ." అన్నాడు. రిక్షా కదిలి వెళ్ళి పోయింది.

బేంకు ఉద్యోగమంటే కేవలం ఫేను కింద కూర్చొని 'రావోయి చందమామ' అనే ఈల పాటను పాడుకుంటూ కాలు మీద కా ు వేసుకుని పనిచేసే ఉద్యోగం కాదనీ, ఇటువంటి క్షామార్కు కష్టాలు కూడా ఉంటాయని అర్థమం ాపోయింది.

ఆ తర్వాత ఓ రోజు క్రిష్ణా జి ్ పామర్రు వెళ్ళాను. హరగోపాల్ అని ఓ మిత్రుడుండే వాడు అక్కడ! యింటికి వెళితే అప్పటికే అతడు ఆఫీసుకి వెళ్ళి పోయినట్టు వాళ్ళావిడ చెప్పింది. "ఆయన చాలా బిజీగా ఉన్నారండి... మీరు కలవటం కుదరదేమో!" అంటూ సందేహం వెలి బుచ్చింది. అంతదూరకూ వెళ్ళాక అతనిని చూడకుండా వెళ్లిపోవటానికి మనస్కరించలేదు. ఆవిడ దగ్గర అడ్రసు తీసుకుని బయలుదేరాను. కొద్ది దూరం వెళ్ళేటప్పటికి హరగోపాల్ కనిపించాడు. కానీ అక్కడి పరిస్థితి, కోలాహలం మాత్రం నాకెంతో ఆశ్చర్యం కల్గించాయి. తెల్లని మల్లెపూవు లాంటి షర్టు ప్యాంటూ వేసుకుని రేబాన్ కళ్ళద్దాలు పెట్టుకుని మండి పోతున్న ఎండలో చెమటలు కక్కుకుంటూ నిలబడి ఉన్నాడు. అతని చేతిలో పలుపుతాడు ఉంది! ఆ తాడు చివర ఓ గేదె ఉంది. గేదె అటూ యిటూ వెళ్ళి పోవటానికి గింజుకుంటూ వుంటే ఇంకో చేత్తోతాడు పట్టుకుని, 'హ ష్ష... హ ష్ష... ట్రై... ట్రై...' అంటూ గేదెను అదిలిస్తూ అది విడిపించుకు పారిపోకుండా అటూ యిటూ చిందులు వేస్తున్నాడు. ఇంకా అక్కడ షామియానా కింద చాలా మంది రకరకాల సూట్లు వేసుకుని గేదెల్ని పట్టుకుని నిలబడి ఉన్నారు. గుర్రప్పందేలు జరుగుతాయని విన్నాను గానీ గేదెల పందాలు జరుగుతాయని నేను వినలేదు.

"హల్లో గోపాల్" అంటూ దగ్గరకు వెళ్ళి పలకరించాను.

"ఎప్పుడు రాక హటాత్తుగా ఊడి పడ్డావేమిటి?..." అంటూ చేతిలోని పలుపుతాడు వదిలి నన్ను కావలించుకున్నంత పని చేసాడు. అంతలో గేదె పారిపోవటానికి ప్రయత్నిస్తే నన్ను వదిలి దాని వెనకాతల పరిగెత్తి నాలుగు నిమిషాల తరువాత దాన్ని తీసుకు వచ్చాడు. అంతలో ఆ గేదె పేడ వేసింది! అతని ఫేంటు కింద భాగమంతా పాడయి పోయింది. "ఛా...." అంటూ దాన్ని వదలబోయాడు. కానీ మళ్ళీ దాని వెనకాతల పరిగెత్తాలని కాబోలు గట్టిగా పట్టుకుని ఉండిపోయాడు.

"ఏమిటిదంతా?" అంటు అడిగేను.

"ఏం చెప్పమంటావు గురూ మా కష్టాలు? ఈ వేళ అన్నగారు వస్తున్నారు.... ఋణమేళా... ఋణాలుయిస్తే సద్వినియోగం కావని ఏకంగా గేదెల్ని కొని యిమ్మని మాకు ఆర్డరు అయింది. అన్నగారు స్వయంగా ఆయన చేతుల్తో ఈ గేదెల్ని రైతులకు అప్ప చెప్తారు.... ఆయన వచ్చేదాకా ఈ ఎండలో ఈ గేదెల్తో ఇలా నిలబడి ఉండాలి...అదిగో... వాళ్ళంతా మా స్టాఫే..." అంటూ చూపించాడు. గేదెగింజు కుంటూ, 'అంబా' అంటూ గట్టిగా అరవడం ఆరంభించింది. "నీ మొహం ఈడ్చా..." అంటూ దగ్గర్లోని ఎండుగడ్డి దాని వంక తోసాడు గోపాల్. అన్నట్టు చెప్పటం మరిచాను. మా హరగోపాల్ అతి చిన్నవాళ్ళను సైతం అతి ఆదరంగా చూసి సేవలందించే ఓ అతి పెద్ద బేంకులో క్లర్కుగా పని చేస్తున్నాడు.

ఔరా... బేంకు వాళ్ళకే కష్టాలు ఉంటాయని ఆ వేళ అన్పించింది.

ఆ తరువాతి రోజుల్లో మరో సంఘటన విన్నాను. ఆదేదో వూళ్లో నలుగురు ముసుగు దొంగలు అర్ధరాత్రి వూట ఓ బేంకు మేనేజరు యింట్లో జొరబడి పిస్తోలు చూపి బెదిరించి స్ట్రాంగ్ రూము తాళాలు అడిగేరుట! ఆయన తన స్కూటరు తాళాలు యిచ్చేడుట. దొంగలు కూడా ఎలాగూ గాభరాగా ఉంటారుకాబట్టి వాటినే స్ట్రాంగ్ రూమ్ తాళాలనుకుని తీయటానికి ప్రయత్నిస్తే ఆ తాళాలు మరీ చిన్నవి కావటం వలన కన్నం లోపల యిరుక్కు పోయాయి తర్వాత అసలు తాళాలు దొరికినా కూడా దొంగలు స్ట్రాంగ్ రూమ్ తెరవటం సాధ్యం కాక పారిపోయారు పోతూ పోతూ "స్ట్రాంగ్ రూమ్ తాళాలకి, స్కూటర్ తాళాలకి తేడా తెలియని నీకు బేంకు ఆఫీసరు ఉద్యోగం ఎవరు యిచ్చారు బే!" అంటూ దులిపి వెళ్ళి పోయారు. కానీ పత్రికలు ఆ ఆఫీసరు



సమయ స్ఫూర్తిని కొనియాడాయి. కథ సుఖాంత మయిపోయింది.

నాకు తెలిసిన మరొకాయన ఉన్నాడు. ఆయన ఆంధ్రాబ్యాంకులోనే పని చేస్తున్నాడు.

ఎప్పుడు కన్పించినా, ఎక్కడ క ంచినా 'నీకు ఫలానా ఆయన తెలుసు కదా!.. మనకో మంచి డిపాజిట్ యిప్పించు! ఈసారి ార్గెట్ చాలా హెచ్చుగా పెట్టేసారు మా వాళ్ళు' అంటూ ఉంటాడు. ఫిక్స్డ్ డిపాజిట్ మొబిలైజే ్ క్యాంప్ అంటూ – డాక్టర్లు కుటుంబ నియంత్రణ పరేషన్ల టార్గెట్ కోసం శ్రమించినట్టు – పాజిట్లు సేకరించడానికి నిరంతర శ్రమ పడుతూ ంటాడు. అతడిని చూస్తే జాలి వేస్తుంది నాకు! ఎం దుకంటె స్వంతానికి ఏ సాయమూ అడగడు! పాజిట్లు అడుగుతాడు! బేంకింగ్ వ్యవస్థ యి త బాగా వర్థిల్లు తూందంటే అలాటి ఉద్యోగు వల్లనే అనిపిస్తూ ఉంటుంది. మరీ అతడు అలా పగుతూ ఉంటె పోరుపడలేక సరదాకి అన్నాను. "నేను 2003 జూలై 1 న రిటైర్ అవుతా ు. ఆ రోజాకన్పిస్తే లక్ష రూపాయల డిపాజిట్ యిస్తాను" అని! వెంటనే అతడు అన్నాడు. "థేంక్ గురూ! ప్రొద్దుట రానా ? మధ్యాహ్నం రానా " అని! అతని సిన్సియారిటీకి, ఆశావాదానికి మురిసిపోయాను.

ఇవన్నీ చూస్తూ ఉంటే నాలో రా రాను మార్పు వచ్చింది! బేంకులో ఉదో గాలంటే హాయిగా ఫేను క్రింద కూర్చుని కొత్త నో ్ల లెక్క పెట్టడం మాత్రం కాదని, పీత కష్టా పీతకు ఉన్నట్లే వాళ్ళ కాష్టాలు వాళ్ళకీ ఉ ాయని తెలుసుకున్నాను. అటు రకరకాల టెంపర్మెంట్లతో వచ్చే కస్టమర్లని సంతృప్తి పరుస్తూ, యిటువైపు అధికారు మెప్పు పొందు ా, లక్షల కొలది ధనాన్ని పైసా తేడా కుండా సాయంకాలానికి జమా ఖర్చులు తేల స్తూ పని చేయడం కత్తి మీద సాము వంటి అర్థం అయిపోయింది. అప్పటి నుండి వాళ్ళ ద నాకు భక్తి గౌరవాలు పెరిగిపోయాయి.

* * *

### నేనెందుకు రాస్తున్నాను?

* పాఠకులు మన కథ చది కొత్త సమస్యలు రేపుతారు. మనకి తెలుసుకోవాల్సిన అవసరం కలి స్తారు. తెల్సుకుని మనం యింకా విశాల దృష్టితో రాస్తాం. అవి చదివి తృప్తి పడరు పాఠకులు. అంచేత నేను రచయిత నయాక మాన కంగా విపరీతమైన అభివృద్ధి సాధించే ు. నాకిపుడు అన్ని శాస్త్రాల సారం తెల్సుకోవాలనే తపన బయల్దే ంది.

– కృష్ణ.

భరాగో–అత్తలూరి సంకలనం : ంచి

# క్రాంతి

మద్రాసు మహానగరంలో జార్జి టౌన్‌లో ఒక మారుమూల వీధిలో ఒక పాతకాలపు లెటర్ ప్రెస్ – అంతకంటే పాతకాలపు ప్రెస్ ఓనర్.

ఒక యువకవి తాను వ్రాసిన సంప్రదాయ కవితా ఖండికలు ఒక సంకలనంగా అచ్చు వేయించుకోవాలని ప్రెస్‌లో అడుగు పెట్టాడు.

"ఏం సంగతి?" అడిగారు ప్రెస్ యజమాని.

"కవితా సంకలన అచ్చు వేయించుకోవాలని"

చకచకా స్క్రిప్టు చేతులు మారడం, ఎస్టిమేట్ వేయడం జరిగిపోయాయి.

"నూటయాభై రూపాయలు అవుతుంది. కాగితం కొని, తెచ్చి పడేయండి. వారం రోజులు పోయాక మీరు వచ్చినా సరే! మీ అడ్రసు, రవాణా ఖర్చులు యిచ్చి వెళ్లినా సరే" అన్నారు ప్రెస్ యాజమాని.

యువకవి లేచి నిలబడ్డాడు గాని, వెళ్లిపోవడానికి ఏ ప్రయత్నమూ చేయలేదు,

"పని ఎప్పుడు మొదలు పెడదాం?" అని పిరికిగా అడిగాడు.

"కాగితం ఈ రోజు వప్పగిస్తే పని రేపే మొదలు పెడతాం."

కాగితం దుకాణం ప్రక్కనే ఉంది. ప్యాకెట్ మోయించుకుని పదినిముషాల్లో ప్రత్యక్షమయ్యాడు యువకవి.

"మీరు వారం రోజుల పోయాక వస్తారా, లేక 150 రూపాయలు ప్లస్ రవాణా ఛార్జీలు, మీ అడ్రసు యిచ్చి వెళతారా?"

"అదికాదూ", అని నసిగాడు యువకవి.

"?... . . . ."

"ప్రూఫులు – "

"మేం దిద్దుతాంగా"

"అది కాదు"

"ఏది కాదయ్యా"టైము తినేస్తున్నావు" అని కొంచేం విసుగ్గా అన్నారు ప్రెస్ యజమాని.

యువకవి మరింత పిరికిగా అన్నాడు, "అదికాదు, కవిత్వం కదండీ ప్రూఫులు నేనే స్వయంగా దిద్దుకుందామని"

"అట్లయితే రెండు వందల రూపాయలివ్వు"

"అదికాదు, ప్రూఫులు నేనుదిద్దుకుంటే మీకు పని తగ్గుతుంది కదా – అటువంటప్పుడు ఛార్జీలు తగ్గాలి గాని పెరగకూడదేమో నని –"

"పని తగ్గడ మేంటీ? నువు గానీ ప్రూఫులు దిద్దితే నాకు పని ఎక్కువైద్ది గాని తగ్గదు. నువు కూర్చోటాని కిక్కడొక కుర్చీ, ప్లాంకూ ఇవ్వాలి. నువు తాగే నీళ్లూ, టీ లూ, సిగరెట్లూ, అందిచ్చటానకొక బోయ్‌ని పనిలోంచి లాగి డిస్టర్బ్ చెయ్యాలి. అదంతా అట్టా వుంచి నీ దిద్దుడు సరిగ్గా అర్థంగాక మా వర్కర్సు పడే బాధలన్నీ సెటిల్ జేసి ఫైనల్ ప్రూఫ్ నేను మళ్లాచూసుకోవాలి. నువుగాని నిశ్చింతగా ఎళ్లిపోతే మాకీ న్యూసెన్సు లేవీ ఉండవు. ప్రూఫులు దిద్దటంలో నా వేగం క్వాలిటీ తెలియని వాడవు నా ప్రెస్ కెందుకొచ్చినట్టో?" అన్నారు ప్రెస్ యాజమాని.

యువకవి వెంటనే బుద్ధి తెచ్చుకుని పని యావత్తూ ప్రెస్ యజమానికి అప్పగించి వెళ్లిపోయాడు.

ఫలితం : ఆ పుస్తకంలో "తప్పొప్పుల పట్టిక" వేయాల్సిన అవసరం రాలేదు.

అదే ఆ ప్రెస్ యజమాని పని నాణ్యతకి "ప్రూఫ్"

* * *

ఆ ప్రెస్ పేరు "క్రాంతి ప్రెస్". ఆ యజమాని కీర్తి శేషులు ధనికొండ హనుమంతరావు గారు.

* * *